26న రాష్ట్రవ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవం

- బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్‌వీ సుభాష్



హైదరాబాద్, నవంబర్ 17 (విజయక్రాంతి): 'సంవిధాన్ గౌరవ్ దివస్' (రాజ్యాంగ దినోత్సవం) వేడుకలను ఈ నెల 26న రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని బీజేపీ నిర్ణయించింది. మంగళవారం పార్టీ కార్యాలయంలో అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్టులతో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్‌వీ సుభాష్ నాయకులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమాల పర్యవేక్షణకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర కార్యదర్శి డా ఓఎస్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి డా వీ పుల్లారావు యాదవ్ సభ్యులుగా కొనసాగుతున్నారన్నారు. ఈనెల 26న తెలంగాణలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సదస్సుకు పార్టీ జాతీయ నాయకులు హాజరయ్యే అవకాశం ఉందని వెల్లడించారు.

కోటి కుటుంబాలకు ఇందిరమ్మ బీమా

- ప్రభుత్వ బీమా పథకాలన్నీ ఒకే గొడుగు కిందికి
- అధికారులకు సీఎం ఆదేశాలు
- 19న సిద్దిపేట సభలో బీమా దరఖాస్తుల ప్రారంభం
- ఇందిరమ్మ చీరల పంపిణీ కూడా!



హైదరాబాద్, నవంబర్ 17 (విజయక్రాంతి): రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు ఇందిరమ్మ బీమా అందాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. ప్రస్తుతం వివిధ శాఖల్లో అమలవుతున్న బీమా పథకాలను ఒకే గొడుగు కిందికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ నెల 19న సిద్దిపేట బహిరంగ సభలో ఇందిరమ్మ బీమా దరఖాస్తుల స్వీకరణను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ఇందిరమ్మ బీమా, ఇందిరమ్మ చీరల పంపిణీపై మంగళవారం జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు ఇందిరమ్మ బీమా పథకం అమలు కావాలని, దానికి తగ్గట్టు ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. బీమా పథకంలో భాగంగా ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా అందనుంది. ఈ బీమా వల్ల ఉపాధి హామీ కూలీలతోపాటు లక్షలాది మంది పేదలు లబ్ధి పొందుతారని సీఎం తెలిపారు. ఇప్పటికే అమలవుతున్న వివిధ రకాల బీమా పథకాల్లో జీవిత బీమా కింద రూ. రెండు లక్షలు, ప్రమాద బీమా కింద రూ. పది లక్షల వరకు అందిస్తున్నట్లు ఆయనకు అధికారులు వివరించారు. ఇప్పటికే రాష్ట్రంలో వివిధ శాఖల్లో అమలవుతున్న అన్ని బీమా పథకాలను ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చి, వారికి లభిస్తున్న ప్రమాద బీమాను యథాతథంగా అందేలా చూడాలని సీఎం అన్నారు. కొన్ని శాఖల్లో ప్రస్తుతం ఉన్న రెండు లక్షల రూపాయల జీవిత బీమాను ఇందిరమ్మ బీమా పరిధిలోకి తీసుకువచ్చి ఐదు లక్షల రూపాయలకు పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి బీమా భద్రత అందుకుంటున్న వారిలో ఏ ఒక్కరినీ కూడా తప్పించడానికి వీల్లేదని సీఎం తేల్చిచెప్పారు.

అర్హులైన మహిళలందరికీ చీరలు

సిద్దిపేట బహిరంగ సభలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందాలని సమీక్షా సమావేశంలో అధికారులను ఆయన ఆదేశించారు. చీరలను తక్షణమే అన్ని జిల్లాలకు తరలించాలన్నారు. ఇందిరమ్మ బీమా, ఇందిరమ్మ చీరల పంపిణీపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆయన ఆదేశించారు. ఇందిరమ్మ చీరల పంపిణీలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ బీమా పథకంపై విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులకు సీఎం సూచించారు. బీమా దరఖాస్తులను గ్రామ స్థాయిలో అందుబాటులో ఉంచాలన్నారు. సమీక్ష సమావేశంలో సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంవో ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, సీఎంవో కార్యదర్శి మానిక్ రాజ్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్లానింగ్ శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

22న హైదరాబాద్‌కు కాంగ్రెస్ కొత్త ఇన్‌చార్జ్ సందీప్

- పీఏసీ, పీసీసీ విస్తృతస్థాయి సమావేశానికి హాజరు

హైదరాబాద్, నవంబర్ 17 (విజయక్రాంతి): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల కొత్త ఇన్‌చార్జ్ బీఎం సంతోష్ ఈ నెల 22న రాష్ట్రానికి రానున్నారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జ్‌గా కొనసాగిన మీనాక్షినటరాజన్ స్థానంలో కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత బీఎం సందీప్‌ను నాలుగు రోజుల క్రితమే పార్టీ అధిష్ఠానం తెలంగాణకు ఇన్‌చార్జ్‌గా నియమించిన విషయం తెలిసిందే. 22న ఉదయం 11 గంటలకు గాంధీభవన్‌లో పొలిటికల్ అఫైర్స్ కమిటీ (పీఏసీ) సమావేశానికి హాజరుకున్నారు. ఈ సమావేశానికి పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇన్‌చార్జ్ సందీప్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు సభ్యులు హాజరుకానున్నారు. పార్టీ, ప్రభుత్వానికి సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. నామినేటెడ్ పోస్టులు, పార్టీ పదవుల పంపకంపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మధ్యాహ్నం 3 గంటలకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన పీసీసీ విస్తృతస్థాయి సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పార్టీ బలోపేతానికి తీసుకునే అంశాలతోపాటు ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాలపై చర్చించనున్నారు. మరుసటి రోజు కూడా బీఎం సందీప్ హైదరాబాద్‌లో అందుబాటులో ఉండనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులు, సీనియర్ నాయకులతో కొత్త ఇన్‌చార్జ్ సందీప్ భేటీ కానున్నారు.

ఎన్‌వోసీ ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

పరిహారం చెల్లించేందుకు అవసరమైన చట్టాలు, నిబంధనలు అమలు చేస్తామని.. అవసరమైతే ఆ మొత్తాన్ని ముందుగానే జమ చేసేందుకు తాము సిద్ధమని ఆయన స్పష్టంచేశారు. ముంపు అంచనా, వివరాల నిర్ధారణకు అయ్యే ఖర్చును కూడా భరిస్తామన్నారు. బరాజ్ వల్ల ఎగువన ముంపు ప్రభావంపై స్వతంత్ర అధ్యయనం చేసే బాధ్యతను ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ఇప్పటికే ఐఐటీ ఖరగ్‌పూర్‌కు అప్పగించింది. ఛత్తీస్‌గఢ్ అధికారులు కోరిన సమగ్ర అధ్యయనాలు, సర్వేల కోసం తెలంగాణ సుమారు రూ. 9.8 కోట్లు చెల్లించింది. ఐఐటీ ఖరగ్‌పూర్ తన నివేదికను జులైలోనే ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి అందజేసింది. 'భారీ వరదల సమయంలో అదనంగా ముంపునకు గురయ్యే భూమి 100 ఎకరాల లోపే ఉంటుంది. పూర్తి నిల్వ మట్టం వద్ద నదీ భాగాన్ని మినహాయిస్తే సుమారు 32 ఎకరాల ప్రైవేటు భూమి ముంపునకు గురవుతుంది. ఇరు రాష్ట్రాల అధికారులు ఇప్పటికే ఉమ్మడి సర్వేలు చేపట్టారు. రెండు రాష్ట్రాలూ అంగీకరించిన విధానంలో ముంపు బాధితులుగా గుర్తించిన ప్రతి భూ యజమానికీ పరిహారం చెల్లించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉంది' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

రూ. 2వేల కోట్లతో బరాజ్ నిర్మాణం పూర్తి..

సమ్మక్క సాగర్ బరాజ్‌కు తొలి దశలో 50 టీఎంసీల నీటిని వినియోగించుకునేలా, 22.5 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో 2009లో పీవీ నరసింహారావు 'కాంతనపల్లి సుజల స్రవంతి ప్రాజెక్టు'ను ప్రతిపాదించారు. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారీకి కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) 2012 మార్చి 2న సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. కాంతనపల్లి వద్ద ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టు వల్ల 11,408 ఎకరాల భూమి ముంపునకు గురయ్యే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. 17 ఆదివాసీ గ్రామాలు, భద్రతా మౌలిక సదుపాయాలపై ప్రభావం పడుతుందని గుర్తించారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముంపును తగ్గించేందుకు బరాజ్ స్థలాన్ని గోదావరి ఎగువన తుపాకులగూడెం గ్రామానికి మార్చి సమ్మక్క పేరుతో బరాజ్‌కు 2020 ఆగస్టు 18న రాష్ట్ర ప్రభుత్వం నామకరణం చేసింది. పూర్తి నిల్వ మట్టం (ఎఫ్‌ఆర్‌ఎల్) +83 మీటర్ల వద్ద నిల్వ సామర్థ్యాన్ని 6.94 టీఎంసీలకు తగ్గించారు. తుపాకులగూడెం వద్ద గోదావరిపై సుమారు రూ. 2వేల కోట్లతో బరాజ్ నిర్మాణం 2021లో పూర్తయింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండో దశ కింద 4.40 లక్షల ఎకరాలు, రామప్ప – పాకాల అనుసంధాన వ్యవస్థ కింద 30 వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించేందుకు దీన్ని రూపొందించారు. భూపాలపల్లి నియోజకవర్గంలో కొత్తగా 32,563 ఎకరాలకు సాగునీరు అందించడం, మార్గమధ్యంలోని గ్రామాల తాగునీటి అవసరాలను తీర్చడం కూడా ప్రాజెక్టు లక్ష్యాలు. ములుగు, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, మహబూబాబాద్, సూర్యాపేట, జనగామ, నల్లగొండ జిల్లాల పరిధిలోని కరువు పీడిత, ఫ్లోరైడ్ ప్రభావిత, వెనుకబడిన, గిరిజన ప్రాంతాల్లో సాగు, తాగునీటి భద్రతకు ఈ ప్రాజెక్టు తోడ్పడనుంది.

సీడబ్ల్యూసీ, ఛత్తీస్‌గఢ్ ఆమోదమే కీలకం

సమ్మక్క సాగర్ బరాజ్‌కు పర్యావరణ, వన్యప్రాణి సంరక్షణ అనుమతులతోపాటు తొలి, రెండో దశ అటవీ అనుమతులు ఇప్పటికే లభించాయని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. జలవిజ్ఞాన విభాగం, సీఎస్‌ఎంఆర్ఎస్, కేంద్ర భూగర్భ జల మండలి, కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ తదితర సంస్థల సాంకేతిక పరిశీలనలు పూర్తయ్యాయని పేర్కొంది. కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) వద్ద పరిష్కారం కావాల్సిన ప్రధాన అంతర్రాష్ట్ర అంశానికి ఛత్తీస్‌గఢ్ ఆమోదం తెలపాల్సి ఉంది. ఈ అంశంపై తెలంగాణ తరపున పలు దఫాలుగా చర్చలు జరిగాయని, లేఖలు కూడా రాశామని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. సాంకేతిక అంశాల్లో చాలా వాటిని పలుమార్లు పరిశీలించామని, నిర్ణయం తీసుకునేందుకు తగిన సమాచారం ఇప్పుడు అందుబాటులో ఉందని తెలిపారు. ఛత్తీస్‌గఢ్ ప్రజల ప్రయోజనాలన్నింటినీ కాపాడుతూ తెలంగాణలో లక్షలాది మంది రైతులకు సాగునీటి భద్రత కల్పించాలన్నది తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్‌వోసీ త్వరగా లభిస్తే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టును వినియోగంలోకి తీసుకురావచ్చని, ఇరు రాష్ట్రాలకూ ప్రయోజనం చేకూరడంతో పాటు ఉమ్మడి నదీజలాల విషయంలో సహకార సమాఖ్య స్ఫూర్తి బలపడుతుందని ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయికి ఆయన తెలిపారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఎన్‌వోసీని త్వరగా జారీ చేయాలని, మిగిలిన అనుమతుల ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు. ఇందుకు ఛత్తీస్‌గఢ్ సీఎం సానుకూలంగా స్పందించారు.

సోనియా పేరు ఎత్తే అర్హత మీకు లేదు

- ఆత్మకథలో మీలాంటి నమ్మక ద్రోహులకు స్థానం లేదు
- కేటీఆర్‌పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఫైర్



హైదరాబాద్, నవంబర్ 17 (విజయక్రాంతి) : కేటీఆర్ పని పాటా లేక చిట్‌చాట్ పేరుతో చెత్త మాటలు మాట్లాడుతున్నాడని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం పైన ప్రతిరోజూ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నాడని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఎవరూ పట్టించుకోకపోవడంతో మీడియాలోనైనా ఉండటానికి కేటీఆర్ ఆరాటపడుతున్నాడుతున్నాడని మంగళవారం ఆయన ఒక ప్రకటనలో విమర్శించారు. 'సోనియాగాంధీ పేరు ఎత్తే నైతిక అర్హత మీకు లేదు. గాంధీలది త్యాగాల కుటుంబం. సోనియమ్మ ఆత్మకథలో మీలాంటి నమ్మక ద్రోహులకు స్థానం లేదు' అని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి రాహుల్‌గాంధీకి బాడీగార్డ్‌గా వ్యవహరించారని కేటీఆర్ అంటున్నాడు.. నమ్మిన నాయకుడి కోసం ప్రాణం ఇచ్చే తత్వం మాది. మీలాగా నమ్మించి మోసం చేసే వ్యక్తులం కాదు మేం. ఆనాడు టీఆర్ఎస్ కోసం పనిచేసిన అనేక మంది నాయకులను నమ్మించి గొంతు కోసిన చరిత్ర మీది అని ఆరోపించారు. కాంగ్రెస్ పేదల ఉసురు పోసుకుంటుందని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆది శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు.

భర్తలు లేకున్నా.. సర్కార్ అండగా ఉంటుంది!

- ఎంపీ బలరాం నాయక్ వివాదాస్పద వ్యాఖ్యలు
- వక్రీకరించారని ఎంపీ వివరణ

మహబూబాబాద్, నవంబర్ 17 (విజయక్రాంతి): భర్తలు లేకున్నా.. చెల్లెళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, వితంతు పెన్షన్ ఇస్తుందని మహబూబాబాద్ ఎంపీ బలరాంనాయక్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. మహబూబాబాద్ జిల్లా గూడూరులో ఎంపీ చేసిన వ్యాఖ్యలు వైరల్ కావడంతో, తాను ఎలాంటి దురుద్దేశంతో వ్యాఖ్యలు చేయలేదని, మారుమూల ఆదివాసి ప్రాంతంలోని మహిళలను తన సోదరీమణుల్లాగా భావించి, వారి భర్తలు చనిపోతే కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత పథకం ద్వారా పింఛన్ అందించి అండగా నిలుస్తుందని వివరించేందుకే చెప్పానని అన్నారు. తన వ్యాఖ్యలను కావాలని వివాదాస్పదం చేశారని, ఇందులో ఎలాంటి దురుద్దేశం లేదని, ఒకవేళ ఎవరికైనా తప్పుగా అనిపిస్తే క్షమించాలని ఆయన ఆ తర్వాత వివరణ ఇచ్చారు.

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
బిల్డింగ్ మెయింటినెన్స్, హెడ్ క్వార్టర్స్

Lr.No.11/EE/BLDG-MAINT/HQ/CMC/2026-27, తేదీ: 17-11-2026
NIT No.11/EE/BLDG-MAINT/HQ/CMC/2026-27,తేదీ: 17-11-2026, పని పేరు: ID కార్డ్స్ మరియు ID కార్డ్ హోల్డర్స్, అంచనా మొత్తం: 101.00 లక్షలు. బిడ్ల స్వీకరణకు ప్రారంభ తేదీ/దివరి తేదీ & సమయం: 18-11-2026న సా. 4.00గం./25-11-2026న సా. 4.00గం. అధికారి పేరు & దిరునామా: శ్రీమతి సిహెచ్. శ్రీకాంతి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, బిల్డింగ్ మెయింటినెన్స్, హెడ్‌క్వార్టర్స్, CMC. సెల్:9849908080. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://tender.telangana.gov.in/ వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, బిల్డింగ్ మెయింటినెన్స్, హెడ్ క్వార్టర్స్, CMC
DIPR RO.No.13862-PP/CL/ADVT/2026-27, Dt: 17-11-2026

HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: రాఖిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్డు, నవరంగ్‌పురా, అహ్మదాబాద్-09. శాఖ కార్యాలయం: మెస్సర్స్ HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, దిరునామా: శ్రీ బాలాజీ PSR టవర్, 1వ అంతస్తు, ఇం.నం. 1-8-616, 1, ప్రకాశ్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016

వేలం అమ్మకం ప్రకటన సహిత ఇ-వేలం అమ్మకం ప్రకటన
(రుణగ్రహీత/కో-అప్లికెంట్/సాధారణ ప్రజలకు)
(SARFAESI చట్టం, 2002లోని రూల్ 9 (1)తో చదువబడే రూల్ 8(6) క్రింద)

HDB ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ అధీకృత అధికారియగు దిగువ సంతకందారు " ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు " అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికపై" దానిని పెక్కుయించు హక్కుతో దిగువ తెలిపిన రుణ ఖాతా కొరకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద దిగువ ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.

1) అప్లికెంట్ మరియు కో-అప్లికెంట్ పేరు మరియు దిరునామా: 1) మాతృశ్రీ ఏజెన్సీస్, ఖంటి నం. 3-5/2, అల్లునూర్, కరీంనగర్-505001, తెలంగాణ మరియు అర్.సి.ఐ. బిల్డింగ్ ఇంనం. 8-1-110 78-1-111, సర్వే నం. 376, మీర్జాం, కట్టారాంపూర్, కరీంనగర్-505001. 2. మాస్తిత ఏజెన్సీస్, ఖంటి నం. 3-5/2, అల్లునూర్ రోడ్డు, కరీంనగర్-505001, తెలంగాణ. 3. నలుమచ్చు సంతోష్, ఇం.నం. 8-1-1107 మరియు 8-1-111,కట్టారాంపూర్, కరీంనగర్, -505001, తెలంగాణ. 4. మాధురి నేలమంను, ఇం.నం. 801-110, ఎరుకలగుడిసెల, కరీంనగర్-505001, తెలంగాణ.
రుణ ఖాతా నం.50719689, 11-06-2025 నాటికి రూ.1,16,93,275.59/- (ఒక కోటి పదహారు లక్షల తొంభై మూరు వేల రెండు వందల డెబ్బై ఐదు రూపాయల యాభై తొమ్మిది పైసలు మాత్రమే) మరియు పూర్తి చెల్లింపు తేదీ వరకు తదుపరివడ్డీ/ అనుషంగిక ఖర్చులు/వ్యయాలతో సహా.
సెక్యూర్డ్ క్రెడిటారీకు తెలిసిన ఏవిని తాకట్టు రుణఖాతా వివరాలుచేపు
స్థిరాస్తుల వివరాలు: ఐబమ్ నం: సబ్ తాలూ మరియు జిల్లా రిజిస్ట్రేషన్ ఆఫీస్ కరీంనగర్ అధికార పరిధిలో, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్ పరిధిలో కరీంనగర్, కట్టారాంపూర్ లొకాలిటీ వద్దగల సర్వేనం. 376లో గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 741 చ.అడుగులు మరియు మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 775.50 చ.అడుగులు మొత్తం విస్తీర్ణం 292.24 చగజాలు లేదా 244.34 చ.మీటర్లు కలిగిన మున్సిపల్ బోర్ నం. 8-1-110 (మొదటి అంతస్తు) మరియు 8-1-111 (గ్రౌండ్ ఫ్లోర్) కలిగిన ఆర్.సి.సి.రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు ఇల్లు యావత్తూ. ఉత్తరం: కొమురయ్య ఇల్లు, దక్షిణం: ప్రతిపాదిత 30ఆ.వి.రోడ్డు, తూర్పు: చంద్రయ్య ఇల్లు, పడమర: ఎస్. పుష్ప ఇల్లు.

రిజర్వు ధర	బయానా డిపాజిట్	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేదీ మరియు సమయం	బయానాకు చివరి తేదీ & సమయం
Rs.1,16,39,052/-	Rs.11,63,905/-	Rs.1,00,000/-	04-12-2026న ఉ.11.00గం. నుండి మ. 12.00గం. వరకు	03-12-2026న సా.6.00గం.వరకు

టెండర్-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు:
1. వేలం విక్రయం 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో పైన పేర్కొన్న పట్టికలో సూచించిన తేదీలలో ఆన్‌లైన్ ఇ- వేలం బిడ్డింగ్ విధానంలో నిర్వహించబడుతుంది మరియు వెబ్‌సైట్ https://www.bankeauctions.com మొబైల్ యాప్ ద్వారా బిడ్డింగ్ చేయవచ్చును. 2. ఆసక్తిగల బిడ్డర్లు తమ EMD మొత్తాన్ని లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా (https://www.bankeauctions.com తో తమ పేరు నమోదు చేయడానుట ద్వారా యూజర్ ఐడి మరియు పాస్‌వర్డును ఉచితంగా పొందవచ్చు) వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా దాఖలు చేయాలి. బయానాను ఏ HDB ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్ పేరున తీసిన రిజర్వు రేటులో 10% బయానా కొరకు ఆర్టర్/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించాలి. బిడ్ పోర్టల్‌లో బిడ్డరు నమోదు (వన్ టైమ్) తరువాత ఆగోరు బిడ్డరు/ కొనుగోలుదారు బిడ్ డాక్యుమెంట్లు దాఖలుకు దివరి తేది మరియు సమయంలోగా పేమెంట్‌లో దిగువ డాక్యుమెంట్ల కాపీలు అప్‌లోడ్ చేయవలసి ఉంటుంది. అవగా i) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ కాపీ. ii) పాన్ కార్ కాపీ, iii) గుర్తింపు / దిరునామా రుజువు (KYC) రుజువు అనగా ఓటర్ ఐడి కార్డు/ డ్రైవింగ్ లైసెన్స్/ పాస్‌పోర్ట్ మొ॥ స్వయం ధృవీకృత కాపీ. ఇది లేకుంటే బిడ్ తిరస్కరించబడుతుంది. అనుబంధం-II & III సాఫ్ట్ చేసిన కాపీని అప్‌లోడ్ చేయాలి (వివరాలకై https://www.bankeauctions.com నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును) తగువిధంగా పూర్తి చేసిన తరువాత మరియు సైనింగ్ కూడా అవసరం. ఆసక్తిగల బిడ్డరు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్, రేటా అప్‌లోడ్ చేయాలి. ఇంటర్-సే బిడ్డింగ్ మొ॥వాటిపై శిక్షణ/ ప్రదర్శన కల్పించుటలో సహాయం అవసరమైన బిడ్డరు సంప్రదించండి: M/s. C1 India Pvt. Ltd, ఆఫీస్ నెం. 212, 2వ ఫ్లోర్, ఎ-వింగ్, గట్ నెం. 24, పార్ట్ నెం. 2, గ్రామం - పాటిల్ ఎస్టేట్ రోడ్, ఎదురుగా: ఫోర్జ్ ఇండస్ట్రీస్, ఎమ్.ఐ.డి.సి. పిరంగుట్, దుండిగల్, మేడ్చల్ - 500043, తెలంగాణ, ఇ-మెయిల్ ఐడి:support@bankeauctions.com, సపోర్ట్ హెల్ప్‌లైన్ నంబర్స్:124-4302020 / 21 / 22 / 23, 7291981124 / 1125 / 1126, సేల్స్ విచారణలు: sales@bankeauctions.com, 7291981129 3. వేలంలో పాల్గొనదలచిన బిడ్డరు తప్పనిసరిగా సున్నంగా పోతాది, చుట్టిరుతంగా వేలంలో పాల్గొనాలి. అగా, తను తన సొంత తరపున వేలంలో బిడ్డింగ్ చేస్తున్నట్లు లిఖితపూర్వకంగా డిక్లరేషన్ సమర్పించాలి. ఇతరుల తరపున వేలాని ఎటువంటి అధికార ప్రతినిధులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదు. 4. వేలంలో పాల్గొనదలచిన ఆసక్తిగల బిడ్డర్లు టెండర్ ఫారంలు మేనేజర్, HDB ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్, శ్రీ బాలాజీ PSR, టవర్స్, 1వ అంతస్తు, ఇం.నం. 1-8-616,1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ - 500016 నుండి పొందవచ్చును. 5. కాగోరు బిడ్డరు ప్రకటించబడిన టెండర్-సహిత-వేలం యొక్క 21-12-2026న సా. 6.00గం.లోగా HDB ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్ పేరున తీసిన రిజర్వు రేటులో 10% బయానా కొరకు ఏ ఆర్టర్/డిమాండ్ డ్రాఫ్ చెల్లింపుతో సహా HDB ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్ అధీకృత అధికారి దిరునామాకు సీల్డ్ కవరులో సరైన టెండర్ ఫారంలో మాత్రమే తమ బిడ్డు దాఖలు చేయాలి. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు బిడ్డరు సంప్రదించండి: మెస్సర్స్ HDB ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్, శ్రీ బాలాజీ PSR, టవర్స్, 1వ అంతస్తు, ఇం.నం. 1-8-616,1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ - 500016 నుండి పొందవచ్చును. 6. గెలుపొందిన బిడ్డర్, అమ్మకం పూర్తయిన వెంటనే అదే రోజున లేదా మరుసటి పనిదినం లోపు అమ్మకపు మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలుపుకుని) చెల్లింపు మరియు అమ్మకం నిరాకరణ అయిన తేదీ నుండి 15 రోజులలోపు మిగిలిన 75% మొత్తాన్ని చెల్లించాలి, అలా చేయడంలో విఫలమైతే, 25% ప్రారంభ డిపాజిట్ జప్తు చేయబడుతుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ అది వాపసు ఇవ్వబడదు. పైన పేర్కొన్న విధంగా మొత్తం బిడ్ మొత్తంలో 25% చెల్లించడంలో విజయవంతమైన బిడ్డర్ విఫలమైతే, తదుపరి విజయవంతమైన బిడ్డర్‌ను పరిగణించి, అమ్మకాన్ని పూర్తి చేయడానికి వారికి పాతిక రోజులు అవకాశం ఇవ్వబడుతుంది. 9. ఇక్కడ నిర్దేశించిన కాలపరిమితిలోపు అమ్మకపు ప్రతిఫలాన్ని స్వీకరించిన తర్వాత మాత్రమే, అధీకృత అధికారి విజయవంతమైన కొనుగోలుదారునికి అమ్మకంపై అమ్మకపు ధృవీకరణ పత్రాన్ని జారీ చేస్తారు. 10. విజయవంతమైన కొనుగోలుదారు చట్ట ప్రకారం వర్తించే విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు మొదలైన రూపాయి చెల్లించవలసిన ఛార్జీలు/ఫీజులను భరించాలి. 11. విజయవంతమైన బిడ్డర్ ప్రదుత్వ రంగ సంస్థలు మరియు సాధార సంస్థలకు చెల్లించవలసిన చట్టబద్ధమైన బకాయిలు (చట్టబద్ధమైన ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు మరియు ఇతర బకాయిలు), ఏవైనా ఉంటే బిడ్డింగ్, తమ్మీదులకు చెల్లించాలి. 12. అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండా టెండర్ లేదా బిడ్డును, ఏవైనా లేదా అన్ని ఆఫర్‌లను ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికి మరియు వేలంపాటను వాయిదా వేయడానికి/వాయిదా వేయడానికి/రద్దు చేయడానికి సంపూర్ణ హక్కు ఉంటుంది. అంతేకాకుండా, ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా అమ్మకపు నిబంధనలు మరియు షరతులను సవరించడానికి కూడా వారికి పూర్తి అధికారం ఉంటుంది.

తేదీ:17-11-2026, ప్రదేశం: హైదరాబాద్ | సం/- అధీకృత అధికారి, HDB ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్

PRUDENT ARC LIMITED
రిజిస్టర్డ్ & కార్పొరేట్ ఆఫీస్: 611, D మాల్, ప్లాట్ నం. A-1, న